సుల్తానాబాద్‌లో బీభత్సం సృష్టించిన లారీ - ఒకరి మృతి 8లో..

కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే 8లో..



క్రమబద్ధీకరణపై ఆశలు

- పదిహేనేళ్లుగా రెండో ఏఎన్‌ఎంల వెట్టిచాకిరి
- మొదటి ఏఎన్‌ఎంలతో సమానంగా విధులు
- గత ప్రభుత్వ హయాంలో పోరాడినా దక్కని ఫలితం
- ప్రస్తుత ప్రభుత్వమైనా పట్టించుకోవాలని వేడుకోలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో పదిహేనేళ్లుగా రెండో ఏఎన్‌ఎంలు వెట్టిచాకిరి చేస్తున్నారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిం చాలని పోరాడుతున్నప్పటికీ ఏ ప్రభుత్వం కనికరించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో రెండు దఫాలుగా విధులు బహిష్కరించి వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా కూడా ఫలితం దక్కలేదు. ఎన్నికల సందర్భంగా వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశలు పెంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువగా తీసుకెళ్లేందుకు జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ద్వారా 2008లో రెండో ఏఎన్‌ఎంలను నియమించారు. అప్పటివరకు పీహెచ్‌సీల్లో ఒకరిద్దరు స్టాఫ్ నర్సులు, సబ్‌సెంటర్‌కు ఒక్కరు మాత్రమే ఏఎన్‌ఎం ఉండేవారు. వారిపై పనిభారం పెరగడంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండవ ఏఎన్‌ఎంలను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించారు. అందులో భాగంగా జిల్లాలో 97 మందిని నియమించారు. ఒక్కో సబ్‌సెంటర్ పరిధిలో 5 వేల జనాభా ఉంటే, ఒక్కో ఏఎన్‌ఎం 2500 మంది జనాభాకు సేవలు అందించాల్సి ఉంటుంది. మొదట వీరికి నెలకు 3,200 రూపాయల వేతనం ఇవ్వగా, ప్రస్తుతం 27,300 రూపాయలు ఇస్తున్నారు. మొదటి ఏఎన్‌ఎంలకు సీనియారిటీని బట్టి 70 వేల నుంచి లక్షా 50 వేల రూపాయల వరకు వేతనాలు ఇస్తున్నారు. వారితో సమానంగా విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్‌ఎంల వేతనాలు చాలా తక్కువ. గ్రామాల్లో ప్రజలకు అందు బాటులో ఉంటూ, అంకిత భావంతో ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. రోగులకు ఇంజక్షన్లు, మందులు ఇవ్వడం, ఇమ్యునైజేషన్, పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు టీబీ, హెచ్‌ఐవీ, లెప్రసీ, బోదకాలు, కలరా, మసూచి, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, స్వైన్ ఫ్లూ, కరోనా వంటి ప్రమాదకర వ్యాధుల పట్ల ప్రజలను జాగృతం చేసి వారికి ప్రాథమికంగా వైద్య చికిత్సలు అందిస్తున్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు(ఫైల్)

● ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

ప్రజలు తమ పరిసరాలను, నీరు, ఆహారం, పరిశుభ్రంగా ఉంచుకునేలా వారిని చైతన్యవంతం చేసి ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యాన్ని నిత్యం పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం, వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించడం, వైద్య శిబిరాలు నిర్వ హించి వారికి మందులు అందజేయడం వంటి విధులు నిర్వహిస్తు న్నారు. గర్భిణులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి కాన్పులు చేయించడం, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, ప్రజలను చైతన్యపరిచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి ఆరోగ్యవం తమైన బెటర్ సొసైటీ నిర్మాణానికి తోడ్పతున్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించారు. అప్పుడు వారి సేవలను మెచ్చుకొని సన్మానం చేసిన ప్రభుత్వం ఆ తర్వాత పట్టించుకోకపోవడం విచారకరం. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వారందరి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని వారు పేర్కొంటున్నారు. పది హేను సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై, అప్పుల బాధలు అధికమై శారీరకంగా, మానసికంగా కృంగిపో తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, గత ప్రభుత్వం గానీ, సంబంధిత ఉన్నతాధికారులు గానీ పట్టించుకోవడం లేదని వాపోతు న్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియమితులైన డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేసిన ప్రభుత్వం తమను రెగ్యులరైజ్ చేయడం లేదన్నారు. ఆరు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, ఆ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టలేదని చెబుతున్నారు. ఇటీవల రెండో ఏఎన్‌ఎంల సంఘం ప్రతినిధులు ప్రభుత్వానికి మరోసారి విన్న వించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టాలని రెండో ఏఎన్‌ఎంలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎంపీవో వేధింపులపై విచారణ


విచారణకు హాజరైన కార్యదర్శులు

మంథని, మే 31: తమను విధుల నిర్వాహణతోపాటు వ్యక్తిగత పనులు చేయాల ని వేధిస్తున్న మండల పంచాయతీ అధికారి ఆరీఫ్‌పై పంచాయతీ కార్యదర్శులు అదనపు కలెక్టర్, డీపీవోలకు చేసిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో జడ్పీసీఈవో నరేందర్ శుక్రవారం విచారణ జరిపారు. మండలంలోని పలు వురు కార్యదర్శులకు ప్రొబేషనరీ కాలం పూర్తికాగా వారికి రెగ్యులర్ అయినట్లు లెట ర్ ఇచ్చే విషయంలో సైతం భారీగా డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. అదే విధంగా కార్యదర్శులను ప్రతీ విషయంలో డబ్బులు డిమాండ్ చేయడంతో ఇవ్వని కార్యదర్శు ల గ్రామపంచాయతీలను తనిఖీ చేయడం, అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ మెమోలు ఇష్యూ చేస్తూ భయాభ్రాంతులకు గురిచేస్తున్నాడన్నారు. మహిళా కార్యదర్శులకు అర్ధరాత్రి సమయాల్లో ఫోన్లు చేసి మాట్లాడటం, వారి భర్తల గురించి చులకనగా చేసి మాట్లాడటంతోపాటు అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తున్నట్లు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీవో బాధలు భరించలేక కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

నేడు ఈజీఎస్ సోషల్ ఆడిట్ సమావేశం

మంథనిరూరల్, మే 31: ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై శనివారం సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పూర్ణచందర్ శుక్రవా రం తెలిపారు. గత సంవత్సర ఏప్రిల్ నుంచి ఈ సంవత్సరం మార్చి నెల వరకు మండలంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్, పంచాయతీరాజ్, అటవీశాఖల ఆధ్వర్యంలో నిర్వ హించిన పనులపై సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పథ కంలో రూ.5.66కోట్లు, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 8.01కోట్లు, అటవీశాఖ ఆధ్వర్యం లో 7.40లక్షల పనుల్లో వేతనాల చెల్లింపు, మెటీరియల్ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిన బృందం ఈ వేదిక ద్వారా వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు.

'ధరణి' సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం..

- మంథని ఆర్డీవో హనుమా నాయక్


తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆర్డీవో

ముత్తారం, మే 31: ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథ ని రెవెన్యూ డివిజనల్ అధికారి వి హనుమ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేసి ధరణిపై సమీక్ష నిర్వహించా రు. మండలంలో 32దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. ధ్రువీకరణ పత్రా లు ఎప్పటికప్పుడు జారీ చేయాలని, అక్రమ మైనింగ్‌పై నిఘా పెట్టాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.సుమన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో మాజీ సీఎం కేసీఆర్ పాత్ర మరువలేనిది

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోరుకంటి చందర్

పెద్దపల్లి టౌన్, మే 31: తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర మరవలేనిదని, దశబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రా న్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయన దక్కిందని జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. రాఘవపూర్‌లోని జిల్లా పార్టీ కార్యా లయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ పుట్ట మధులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చందర్ మాట్లాడారు. దశాబ్దకాలం పాటు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలన అందించారని, రైతుబంధు, రైతుబీమాతో పాటు అసరా పింఛన్లు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడన్నారు. పదేళ్ల పాల నలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దూసుకుపోయిందని, దేశంలో నంబర్‌వన్ రాష్ట్రంగా నిలిపాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు శనివారం హైదరాబాద్ లో జరిగే దశాబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమంలో జరిగే కొవ్వొతుల ర్యాలీ, జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి ని యోజకవర్గం నుంచి 25మంది చొప్పున హైదరాబాద్ హాజరుకావాలని సూచించారు. జూన్ 3న జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగు సమావేశానికి అన్ని నియోజకవర్గ నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి అభిషేక్, పెంట రాజేష్, గోపు ఐలయ్య యాదవ్, మురళిధర్‌రావు, ఉప్పు రాజ్‌కుమార్, నారా యణదాస్ మారుతి, శ్రీనివాస్, నూతి తిరుపతి, నవీన్‌కుమార్ తదితరులున్నారు.

పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నివారించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది

పెద్దపల్లిటౌన్, మే 31: ప్రజా ఆరోగ్యాలకు తీవ్రంగా హానికరమైన పొగాకు వాడకాన్ని నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పొగాకు వ్యతిరేక దినోత్స వం నేపథ్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రంగంపల్లి మీదుగా కమాన్ వరకు, కమాన్ నుంచి తిరిగి పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవం థీమ్ అయిన పొగాకు సంస్థల జోక్యం నుండి పిల్లలను రక్షించడం దిశగా అవ గాహన కల్పిస్తున్నామన్నారు. ప్రపంచంలో ఎదుర్కొం టున్న సమస్యల్లో ఒకటి ధూమపానం, పొగాకు వాడకమని, ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు మరెన్నో కారణంగా చాలా మంది ఈ అలవా టును ఎంచుకుంటారని, ఎవరైనా సిగరెట్ తాగినప్పుడు, తనకు మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారందరికీ హాని చేస్తున్నారన్నా రు. పొగాకు వాడకం మానవ శరీరంపై అనేక దుష్ప్రభావాలను చూపుతుందని, పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టంపై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టాల ప్రకారం బహిరం గ ప్రదేశాలలో పొగాకు సేవించడం నిషేధమని అతిక్రమించిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే బడుతుందన్నారు. విద్యాలయాల చుట్టూ 100 గజాల లోపు పొగాకు సేవనం, ఉత్ప త్తులపై అమ్మకం నిషేధ మని, అతిక్రమించిన వారిని జరిమానా విధించబడుతుందని ఆయన పేర్కొన్నారు. 18 ఏళ్ళ సంవత్సరాలలో పు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదం అని, ప్రతి పొగాకు ఉత్పత్తులపై నిర్ణీత ఆరోగ్య హెచ్చరి కలు ఉండవలెనని, పొగాకు ఉత్పత్తులోగల నికోటిన్ దాని మోతా దు సూచించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. పొగాకు ఉత్పత్తులు ధూమపానం ద్వారా గాని లేదా నోటి ద్వారా గాని ఏ విధంగా సేవించిన ప్రమాదకరం వీటి వలన క్యాన్సర్ వ్యాధికి గురి అయ్యే అవకాశం ఎక్కువని, జిల్లా ప్రజలకు పొగాకు వాడకం వలన కలిగే నష్టాలను అర్థం చేసుకొని పొగాకు వాడటం అలవాటు ఉన్నవారు, పొగాకు మానేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం వైద్యారోగ్య సిబ్బందిచే పొగాకు ఉపయో గించం అని, పొగాకు వాడకాన్ని నిరోధించడానికి ప్రేరేపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి (ఎన్‌సీడీ)డాక్టర్ ఆర్. రాజమౌళి, జిల్లా కన్వీనర్ (ఐ.ఆర్.సి.ఎస్) కావేటి రాజగోపాల్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ స్వప్న, యంఎల్‌హెచ్‌పిలు, డాక్టర్ అభినయ్, డాక్టర్ కీర్తన, డాక్టర్ స్వాతి, యస్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో టి. రాజే శం, తిరుపతి రెడ్డి, ఎన్‌సిడి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌లు, శ్రీ యం. సాంబయ్య, యం.పి.హెచ్.ఇ.ఒలు రాగినేడు, రాఘవాపూర్ యం.ఎల్ హెచ్.పి.లు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశలు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఎన్నికలకు ప్రతిపాదనలు సమర్పించాలి

పెద్దపల్లిటౌన్, మే 31: సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర అథారిటీకి సమర్పించాలని జిల్లా సహకార అధికారి శ్రీమాల ఒక ప్రకటనలో తెలి పారు. జిల్లాలో 7 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6నుంచి 28వరకు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు, వారి సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారి టీ వారికి సమర్పించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు జీపీపీపీపీజీ కృషి

కళ్యాణ్‌నగర్, మే 31: రామగుండంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్య నివా రణను అరికట్టేందుకు జీపీపీపీపీజీ కృషి చేస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు గొడిశెల భీంసింగ్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి ప్రదూషణ పరిహారణ పర్యావరణ పరిరక్షణ గవాక్షం(జీపీపీపీపీ) పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషిని గర్తించిన సింగరేణి యాజమాన్యం 2000లో కోదండ రామాలయ ప్రాంగణంలో 39 గుంటల భూమిని కేటాయించిందని తెలిపారు. కొద్ది రోజుల క్రితం సదం భూమిలో ఫెన్సింగ్‌ను కార్పొరేషన్ అధికారులు తొలగించినట్టు భీంసింగ్ తెలిపారు. మరలా కమిషనర్‌తో మాట్లాడిన మీదట వెదురుతో హద్దులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో నాగరాజు, ఆకాష్, మేకల శ్రీకాంత్, సందీప్ పాల్గొన్నారు.

కమిటీ నియామకం

జీపీపీపీపీజీ నూతన కార్యకర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా గొడిశెల భీంసింగ్, ఉపాధ్యక్షులుగా నూనె శరత్‌మోహన్, మద్దెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా మురళీకృష్ణ, నరేష్, కోశాధికారిగా బోడ సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా శశికాంత్, రాకేష్‌రెడ్డి, మల్లేశ్వరరావు, రవీందర్‌లను ఎన్నుకున్నారు.

అమ్మ ఆదర్శ పనులు పూర్తిచేయాలి

సుల్తానాబాద్, మే 31: మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన పనులను జూన్ నాలుగవ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపీడీవో దివ్యదర్శన్ రావు అన్నారు. సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పాఠశా లల కమిటీలు చేసిన తీర్మానం పనులను నాలుగులోగా పూర్తి చేయాలని, జూన్ మూడవ తేదీ నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం చేపట్టి బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాన్ని ఆశా వర్క ర్లు, అంగన్ వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థుల సహకారంతో విజయవంతం చేయాలన్నారు. కనీసం పది శాతం నమో దును పెంచాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అఫీసర్ దివాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రత్నాకర్ రెడ్డి, సీఆర్‌పీ లు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి వాలీబాల్ క్రీడలు

జూలపల్లి, మే 31. జూలపల్లి మండలకేంద్రంలో గత నెల రోజుల క్రితం ప్రారంభించిన వేసవి వాలీబాల్‌శిక్షణ క్రీడలు శుక్రవారంతో ముగిసాయి. వేసవిలో వాలిబాల్ శిక్షణ పొందిన యువకులు,విద్యార్థులకు జూపిటర్ పాఠశా ల యాజమాన్యం అందె కుమారస్వామి టీషర్టులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు భూసా రపు రవిందర్‌గౌడ్, కోచ్ బొమ్మనవేని సతీష్, కొమ్మ సతీష్, ఆవుల రాజు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

పెర్కపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ధర్మారం, మే31: ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామం లో శుక్రవారం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సౌజన్యంతో నిర్వహిస్తోన్న క్రికెట్ టోర్న మెంట్‌ను కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరు పతిరెడ్డి క్రీడాకారులను పరిచయం అనంతరం టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజ కవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సోగాల తిరుపతి, నాయకులు శంకర్, తిరుపతి, పిట్టల సతీష్,చిమ్మల్ల బీర య్య, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలి - రామగుండం సీపీ ఎం.శ్రీనివాసులు - ఎన్టీపీసీలో ముగిసిన జెమ్ వర్క్‌షాప్


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ ఎం.శ్రీనివాసులు


బాలికలు తయారుచేసిన నమూనాలను పరిశీలిస్తున్న సీపీ

జ్యోతినగర్, మే 31 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని రామగుండం సీపీ ఎం.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రాత్రి ఎన్టీపీసీ కాకతీయ ఆడి టోరియంలో జరిగిన జెమ్ శిక్షణా తరగతుల ము గింపు కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్భంగా సీపీ ప్రసంగిస్తూ ప్రస్తుతం అమ్మాయిలకు మంచి అవకాశాలు వస్తున్నాయని, వాటిని వారు అందిపుచ్చుకొని ఉన్న త శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రధానంగా బాలికలు ఆత్మవిశ్వాసంతో పాటు పట్టుదలతో తాము ఎంచుకున్న రం గంలో రాణించేందుకు కృషి చేయాల న్నారు. తాను చిన్నతనంలో ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. బాలికల సాధి కారత కోసం ఎన్టీపీసీ జెమ్ లాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఇలాంటి వర్క్‌షాప్‌ల వల్ల బాలికలలో ఆత్మవిశ్వాసం, అంకితభావం పెరుగుతాయన్నారు. అంతకుముందు సీపీ శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెమ్ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న 120 మంది బాలికలు తయారు చేసిన వివిధ నమూనా లను సీపీ తిలకించారు. ఈ సందర్భంగా బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. ఎన్టీపీసీ ఈడీ ప్రసంగిస్తూ బాలికల సాధికా రత, వారి నైపుణ్యాన్ని పెంచేందుకు జెమ్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వ హిస్తున్నామని పేర్కొన్నారు. సీఎస్ ఆర్ పథకం కింద ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తు న్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయి దాస్, ఏజీఎం(హెచ్‌ఆర్) సిక్దర్, జీఎంలు, మహిళా సమితి సభ్యులు, గుర్తింపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేముల కృష్ణయ్య, ఆ రెపల్లి రాజేశ్వర్, బాలికలు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న బాలికలు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

PLOTS FOR SALE
★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near Gorrekunta, Potharajpally, Warangal, Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188099

PLOTS FOR SALE
★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road, Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188100


CHANGE OF NAME
★ I, LINGAMPALLY JYOSHNA, W/O. LINGAMPALLY KRISHNA R/O. H.NO. 6-83, GALIPELLI, ELLANTHAKUNTA, RAJANNA SIRICILLA. HAVE CHANGED MY NAME AS " LINGAMPELLY JYOSHNA " W/O. LINGAMPELLY KRISHNA.
AJK-15496

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వరంగల్ ఖమ్మం నల్గొండ మెదక్ నిజామాబాద్ మహబూబ్‌నగర్ రాయచూర్ రంగారెడ్డి ఆదిలాబాద్ కరీంనగర్

వడదెబ్బతో ముగ్గురి మృతి

చొప్పదండి, మే 31: చొప్పదండి, వీణవంక మండలాల్లో, పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో వడ దెబ్బతో ముగ్గురు మృతి చెందారు. మధ్యప్రదేశ్‌కు చెందిన జాకీర్ హుస్సెన్(60) పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌లోని సిమెంట్ ఫ్యాక్టరీలో లారీ డ్రైవర్‌గా పనిచే స్తున్నాడు. శుక్రవారం సిమెంట్ బస్తాల లోడ్‌తో లారీని చొప్పదండికి తీసుకురాగా రహదారి పక్కన నిలిపి మంచినీరు తాగి లారీ వద్ద ఒరిగిపోయాడు. గమనించిన స్థానికులు పోలీసుల కు సమాచారం అందించగా లారీ నంబర్ ఆధారంగా మృతుడి వివరాలను తెలుసుకున్నారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వీణవంక: మండల కేంద్రానికి చెందిన కళ్యాణం రామక్క (75) వడ దెబ్బతో శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రెండు రోజులుగా ఎండ వేడి తీవ్రంగా ఉండడంతో పాటు వేడి గాలి వీయడంతో వడ దెబ్బకు గురై మృతి చెందింది. మృతురాలు రామక్కకు ఇద్దరు కొడుకులు, నలుగురు కూమార్తెలు ఉన్నారు.

జ్యోతినగర్: పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌కు చెందిన ఈదునూరి కిషోర్(34) శుక్రవారం వడదెబ్బతో మృతిచెందాడు. హనుమాన్ మాల ధరించిన కిషోర్ తోటి భక్తులతో కలిసి ఉదయం పాదయాత్రగా జగిత్యాల జిల్లా కొండగట్టుకు బయలుదేరాడు. ఎండవేడి తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోయాడు. అతడిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు ఎన్టీపీసీలో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

కోనరావుపేట, మే 31: కోనరావుపేట మండలం నాగారం మర్తనపేట గ్రామాల మధ్యలో బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు కాగా గ్రామస్థులు జిల్లా ఆస్పత్రికి తరలించారు. వేములవాడ మండలం మారుపాకకు చెందిన మోడిక రవి తన బైక్‌పై మారుపాకకు వస్తుండగా నాగారం-మర్తన్‌పేట గ్రామాల మధ్యలో బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. గాయాలైన రవిని మర్తన్‌పేట మాజీ సర్పంచ్ వంశీ, లింగాల సత్తయ్య గమనించి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు.

అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

- విరిగిపడిన కరెంట్ పోల్
- షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన టీవీలు, రిఫ్రిజిరేటర్లు


గొల్లపల్లిలో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న లారీ

తిమ్మాపూర్, మే 31: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఓ లారీ విద్యుత్ పోల్‌ను ఢీ కొట్టడంతో స్తంభం విరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం ఓ లారీ గొల్లపల్లి నుంచి గుండ్లపల్లి వెళుతున్న క్రమంలో లారీ డ్రైవర్ మద్యం మత్తులో నడుపుకుంటూ వచ్చి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్‌ను లారీతో ఢీకొట్టాడు. దీంతో స్తంభం విరిగి పడి రోడ్డుపై పడిపోయింది. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో పలు ఇళ్లలో టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఇతర పరికరాలు కాలిపోయాయి. గ్రామస్థులు గమనించి రోడ్డుపై ఉన్న లారీని అడ్డుకున్నారు. డ్రైవర్ అక్కడినుంచి తప్పించుకొని పారిపోయాడు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రేణికుంట వద్ద రాజీవ్‌రహదారిపై ఉన్న టోల్ గేటును తప్పించుకునేందుకు గ్రామాల నుంచి లారీలు వెళుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు.


విరిగిన విద్యుత్ స్తంభం

ఆత్మహత్యాయత్నం చేసిన ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ముస్తాబాద్, మే 31: మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నామాపూర్‌కు చెందిన తలారి బుచ్చయ్య(45) అనే ట్రాక్టర్ డ్రైవర్ కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు వరంగల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడు బుచ్చయ్యకు భార్య లక్ష్మి, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

రైతును బెదిరించిన ఇద్దరి అరెస్ట్

చందుర్తి, మే 31: భూమిని చదును చేసుకుంటున్న ఓ రైతు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. కథనం ప్రకారం మండలం లింగంపేట గ్రామా నికి చెందిన కమటం లక్ష్మీరాజం అనే రైతు గత నెల 23 తెల్లవారుజామున భూమిని ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్లతో భూమిని చదును చేయిస్తున్నాడు. వేములవా డ పట్టణానికి చెందిన కొలగాని చందు, ఖమ్మం రమాకాంత్ అనే ఇద్దరు వ్యక్తులతో పాటు ఇద్దరు వ్యక్తులు వ్యవసాయ భూమిని చదును చేస్తున్న రైతు వద్దకు వెళ్లి మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు ఉన్నాయా అంటూ బెదిరింపులకు పాల్పడి, రూ. 40 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఫిర్యాదు మేరకు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ పంపామన్నారు. లింగంపేటకు చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES THRO GANESH BHARI 9296509333

విజయవంతమైన 2వ వారం
Its A Pure LOVE STORY



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
తివోలి - సికింద్రాబాద్ 2.00,10.00
తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.15,9.15

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ - ఘట్‌కేసర్ | కుమార్ ఎ/సి - కాచిగూడ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | కృష్ణ 35ఎంఎం - కాటెదాన్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ/ప్రశాంతి - కాచిగూడ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | సాయిపూజ 70 - సూరారం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | ఆరాధన 70ఎంఎం - తార్నాక | లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.40am
SREE SREENIVASA SCREENS RELEASE

తెలంగాణ బలి దేవత కాంగ్రెస్సే

- వందలాది మంది అమరులయ్యింది ఆ పార్టీ వల్లే...
- అమరుల స్థూపం ఎవరి వల్ల నిర్మించాల్సి వచ్చింది?
- కాంగ్రెస్ పదేళ్ల తాత్సారం వల్లే కదా బలి దానాలు: కేటీఆర్



హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో వందలాది మంది అమరులయ్యింది ఎవరి వల్ల? అమరుల స్థూపం ఎవరి వల్ల నిర్మించాల్సి వచ్చింది.. గతంలో రేవంత్‌రెడ్డి చెప్పినట్లు తెలంగాణ బిడ్డల్ని చంపిన బలి దేవత ఎవరు..? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ప్రశ్నించారు. 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్‌ను ఆయన శుక్రవారం విమర్శించారు. 1952లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది, 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా..? అని నిలదీశారు. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11/14 సీట్లలో తెలంగాణ ప్రజా సమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామికంగా తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్ల తాత్సారం చేసి వందలాది మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలి దానం చేసుకునే దుస్థితికి కారణమైంది అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్సేనని కేటీఆర్ ఆరోపించారు.

తెలంగాణ తేజం పాటను ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ తేజం పేరిట కేసీఆర్(కేశవ చంద్ర రమావత్) సినిమా కోసం రూపొందించిన పాటను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. నటుడు రాకింగ్ రాకేష్ నిర్మించిన కేసీఆర్ సినిమాలోని ఆ పాటను శుక్రవారం నంది నగర్‌లోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ డి.దామోదర్ రావు, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, మధుసూదనాచారి, సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్దార్ సుజాత, సింగర్ విహ, గీత రచయిత సంజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ర్యాలీ

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శనివారం ర్యాలీ జరగనుంది. రాష్ట్ర అవతరణ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మూడు రోజులు పాటు నిర్వహించాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్ నుంచి అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు ఆ పార్టీకి చెందిన ముఖ్య నేతలంతా పాల్గొంటారు.

ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌పై దుష్ప్రచారం

- టీవీ, యూట్యూబ్ చానళ్లపై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

బంజారాహిల్స్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్‌లో మాజీ సీఎం కేసీఆర్ పాత్ర లేకపోయినప్పటికీ కొన్ని టీవీ, యూట్యూబ్ చానళ్లు ఉద్దేశ్య పూర్వకంగా ఆయన పేరును బదనాం చేస్తున్నాయంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ పార్టీ నేతలతో కలిసి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ప్రభుత్వం కోరినట్టు ఇంటెలిజెన్స్ ఇతర విభాగాల అధికారులు నివేదికలు ఇచ్చారు తప్పితే ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ పాత్ర ఉన్నట్టు ఎక్కడా నిర్ధారణ కాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అరెస్టయిన పోలీసు అధికారులు వాంగ్మూలం ఇచ్చారంటూ కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని కొన్ని టీవీ, యూట్యూబ్ చానళ్లు కేసీఆర్ పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా విష ప్రచారం నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్

- ప్రజా సమస్యలు వదిలి.. ఫోన్ ట్యాపింగ్‌పై బీజేపీ దీక్షలా?
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తున్నాయని.. దేశంలో శత్రువులుగా ఉంటున్న ఆ రెండు పార్టీలు తెలంగాణలో మిత్రులుగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. 'ఫోన్ ట్యాపింగ్'పై బీజేపీ దీక్ష చేపట్టడంపై శుక్రవారం ఆయన స్పందించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఫోన్‌ట్యాపింగ్‌పై దీక్ష చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, విపక్ష నాయకుల ఫోన్ల మీద కేంద్రం పెగాసస్ వాడిందన్న ఆరోపణలపై విచారణకు ఎందుకు డిమాండ్ చేయలేదో రాష్ట్ర బీజేపీ నాయకులు చెప్పాలన్నారు.

రాష్ట్రాన్ని లూటీ చేసేందుకే నకిలీ మద్యం: క్రిశాంక్

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్‌లో నకిలీ మద్యం అమ్ముతున్నారని సీజ్ చేసిన సోమ్ డిస్టిలరీస్ కంపెనీని రాష్ట్రాన్ని లూటీ చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడకు తెస్తోందని బీఆర్ఎస్‌నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. మధ్యప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ విభాగానికి ఈ బీరు కంపెనీ.. రూ.575 కోట్ల రుణాన్ని ఎగవేసిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖ వాస్తవాలు తెలుసుకోకుండా అటువంటి సంస్థకు ఎలా అనుమతిచ్చారని మంత్రి జూపల్లిని ప్రశ్నించారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయండి: ఆర్ఎస్పీ

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఈ నెల 9న నిర్వహించొద్దని, ఆ పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. అదేరోజు ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) పరీక్ష కూడా ఉందని, చాలా మంది నిరుద్యోగులు ఐబీ పరీక్ష రాస్తున్నారని, ఎన్నికల కారణంగా పలువురు ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు సన్నద్ధం కాలేదని తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షను నెలరోజులు వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

జోరుగా నిషేధిత బీటీ పత్తి విత్తనాల విక్రయాలు

- రెండు ముఠాలకు చెందిన ఐదుగురి అరెస్ట్



మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్న నిషేధిత పత్తివిత్తనాలు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): నిషేధిత బీటీ పత్తివిత్తనాలను విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఐదుగురిని మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు 1000 కిలోల బీటీ పత్తివిత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత పత్తివిత్తనాల రవాణా జరుగుతోందన్న సమాచారంతో మహేశ్వరం ఎస్‌వోటీ, మాడ్గుల్ పోలీసులు కలిసి బ్రహ్మంపల్లి గ్రామం వద్ద నిఘా పెట్టారు. కారులో నిషేధిత పత్తి విత్తనాలు తరలిస్తున్న రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లికి చెందిన దుగ్గిపూడి మారెడ్డి (58), అల్లం వినోద్ కుమార్ (42), అల్లం మారెడ్డిని అరెస్ట్ చేశారు. మరో ఘటనలో నాచారంలోని వైష్ణవి అగ్రిటెక్ సంస్థలో పనిచేస్తున్న షాద్‌నగర్‌కు చెందిన ఎర్రదొడ్డి నల్లపారెడ్డి సత్యపాల్‌రెడ్డి (52), కేశంపేటకు చెందిన అన్నపురెడ్డి మల్లారెడ్డి (44)ని అరెస్ట్ చేసి.. వారి నుంచి నిషేధిత పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. రెండు ముఠాలకు చెందిన ఐదుగురిని అరెస్ట్ చేసి, వారి నుంచి సుమారు వేయి కిలోల నిషేధిత పత్తివిత్తనాలు, 5 ఫోన్లు, వేయింగ్ మిషన్, ఓ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నేడు గవర్నర్‌ను కలవనున్నన్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు(శనివారం) కలవనున్నారు. ఉదయం 10 గంటలకు రాజ్‌భవన్‌కు వెళ్లి... గవర్నర్‌తో సమావేశం కానున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని గవర్నర్‌ను సీఎం ఆహ్వానించనున్నారు. కాగా, మహారాష్ట్రలో రుణమాఫీ పథకం అమలు ఎలా జరిగిందనే విషయంపై అధ్యయనానికి రాష్ట్రం నుంచి మహారాష్ట్ర వెళ్లిన అధికారుల బృందం రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో నివేదిక ఇవ్వనుంది.

ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)



కేసీఆర్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందా..? కేసీఆర్‌పై చర్య తీసుకోకపోవడానికి కారణమేంటి..? ప్రజలకు రేవంత్ సమాధానం చెప్పాలి" అని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, దానిని కక్కిస్తామని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత దిగజారుడు రాజకీయాలకు పాల్పడిందో జైల్లో ఉన్న పోలీసు అధికారుల నేరాంగీకార పత్రాలను పరిశీలిస్తే అర్థమవుతోందని లక్ష్మణ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యాపారులను హింసించి డబ్బులు వసూలుచేశారని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బీఎల్ సంతోష్‌పై పెట్టిన కేసులను పరిశీలించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

రూ.2,000 కోట్లు అప్పు తీసుకోనున్న రాష్ట్రం

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.2,000 కోట్లు అప్పు తీసుకోనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు శుక్రవారం ఇండెంట్ పెట్టింది. 16 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు, 19 ఏళ్ల కాల పరిమితితో మరో రూ.1,000 కోట్లను రుణంగా తీసుకోనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.4,000 కోట్ల అప్పు కోసం ఇండెంట్ పెట్టింది. తెలుగు రాష్ట్రాలు సహా దేశంలోని 11 రాష్ట్రాలు రూ.19,500 కోట్ల అప్పుల కోసం ఆర్‌బీఐని ఆశ్రయించాయి. జూన్ 4న జరిగే ఈ-వేలం ద్వారా ఈ అప్పులు తీసుకోనున్నాయి.

కేసీఆర్‌ను కాపాడేందుకే బీజేపీ నేతల ధర్నాలు

- అందుకే సీబీఐ విచారణ కోరుతున్నరు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాపాడేందుకే ఆ పార్టీ మిత్రపక్షమైన బీజేపీ.. సీబీఐ విచారణ కోరుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలంటూ బీజేపీ నిరసన చేపట్టడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కొమ్ము కాసినందుకు ప్రతిఫలంగా కేసీఆర్‌ను కాపాడాలని ఆ పార్టీ చూస్తోందన్నారు. ట్యాపింగ్ కేసు నుంచి కేసీఆర్‌ను కాపాడడం ఎవరి తరమూ కాదన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్‌ను ఇరికించారని చెబుతున్న బీజేపీ.. దాన్ని ఎందుకు నిరూపించలేకపోయిందన్నారు. బీఆర్ఎస్‌ను బీజేపీ అనుబంధ సంస్థగా మార్చేశారనిఎద్దేవా చేశారు. ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడేందుకే బీజేపీ నేతలు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై టీపీసీసీ అధ్యక్షుని హోదాలో రేవంత్‌రెడ్డి.. అప్పట్లోనే కేంద్రానికి ఫిర్యాదు చేశారని గుర్తుచేశారు. అసలు మోదీ ప్రభుత్వమే ఫోన్ ట్యాపింగ్‌లు చేస్తుందన్న ఆరోపణలూ ఉన్నాయన్నారు. ముందు ఆ ఆరోపణలపై సీబీఐ విచారణ చేయించుకోవాలని హితవు పలికారు.

అక్టోబరులో స్థానిక ఎన్నికలు!

ఒకేసారి పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. రుణమాఫీ పూర్తయ్యాకే నిర్వహించే అవకాశం

- అప్పటికి బీసీ రిజర్వేషన్లూ కొలిక్కి తెచ్చే కసరత్తు



హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలతోపాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకూ ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు బీసీ రిజర్వేషన్ల అంశం తేలాకే ఈ ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో సర్కారు ఉన్నట్లు తెలిసింది. వాస్తవానికి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత జూన్‌లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, బీసీ రిజర్వేషన్ల విషయం తేలకపోవడం, కులగణనకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉండడంతో తర్జన భర్జన పడుతోంది. కులగణన వివరాల ప్రకారం కాకుండా.. కేవలం ఓటరు జాబితాలో పేర్కొన్న కులాల వారీగా రిజర్వేషన్లను లెక్కగట్టి ఎన్నికలకు వెళ్తే.. కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మరోవైపు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రుణమాఫీ పూర్తయితే ప్రజల్లో సానుకూలత పెరుగుతుందని ఆ పార్టీ భావిస్తోంది. అప్పటిలోగా కులగణనపైనా స్పష్టత వస్తుందని, అక్టోబరులో ఎన్నికలను నిర్వహిస్తే బాగుంటుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

రిజర్వేషన్ల ఖరారుపై సమాలోచన

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లను కల్పిస్తున్నారు. బీసీలకు మాత్రం ఆయా రాష్ట్రాలు వాటి విచక్షణ మేరకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలను జరుపుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లను పెంచాలనే డిమాండ్ కొన్నేళ్లుగా ఉంది. అయితే, రిజర్వేషన్లు 50శాతం కంటే మించకూడదని గతంలో సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. దీంతో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధ విధానంలో జనాభా దామాషా ప్రకారం పోగా.. మిగిలింది బీసీలకు కేటాయించాల్సి రావడమే సమస్యగా పరిణమించింది. ఈ విధానం కోసమైతే ఓటరు జాబితాను పరిశీలించి, వివరాలు సేకరిస్తే రిజర్వేషన్లను నిర్ణయించవచ్చు. అయితే, అప్పుడు తమకు రిజర్వేషన్ తగ్గిందనే అంశంపై బీసీలు సహా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం ఎన్నికలపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 23 శాతానికి తగ్గించింది. ఇదే విధానంలో 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. అప్పుడు కొంతమంది కోర్టుకు వెళ్లడంతో.. ఆ ప్రభుత్వాన్ని కోర్టు ఈ విధానంలో ఎందుకు వెళ్లారంటూ మందలించింది. ఈ ఒక్కసారికి అనుమతించాలని, తరువాత నిర్వహించబోయే ఎన్నికలకు రిజర్వేషన్లను తేల్చి, దాని ప్రకారమే నిర్వహిస్తామని గత ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. కానీ, ఆతర్వాత ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోకపోవడం ప్రస్తుత ప్రభుత్వానికి సమస్యగా మారింది. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖరారు చేయాల్సిన బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన వకుళాభరణం కృష్ణమోహన్ నేతృత్వంలోని పూర్తిస్థాయి డెడికేటెడ్ కమిషన్ (బీసీ కమిషన్) కృషి చేస్తోంది. కుల సంఘాలతో పాటు, నిపుణులు, ప్రొఫెసర్లతో వరుస సమావేశాలను జరుపుతోంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే ఇందుకు సంబంధించిన పలు అంశాలను సీఎంతోనూ చర్చించి, ఒక నివేదికను సిద్ధం చేయనున్నట్టు సమాచారం. కాగా, ఆగస్టులో ప్రస్తుత బీసీ కమిషన్ పదవీకాలం ముగియనుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కమిషన్‌నే కొనసాగిస్తుందా, లేక కొత్త కమిషన్‌ను నియమిస్తుందా అన్నది తెలియాల్సి ఉంది.

ఒకే సారి నిర్వహిస్తే...

సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మూడు దఫాల్లో నిర్వహిస్తే.. మూడుసార్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలో గత ఏడాది అక్టోబరు నుంచి ఇప్పటి వరకు ఏదో ఒక ఎన్నిక జరుగుతుండగా.. నెలలపాటు కోడ్ అమల్లో ఉంది. దీంతో ప్రభుత్వ పనులు ఆలస్యమవడంతో పాటు, సామాన్య జనానికి కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితి మళ్లీ పునరావృతం కాకూడదంటే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఒకే సారి నిర్వహించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ మూడు ఎన్నికలకు రిజర్వేషన్ల అంశం ముడి పడి ఉన్నాయని, జూన్ నుంచి ఆగస్టు వరకు సమయం ఉంటే ఈ అంశాన్ని తేల్చేసే అవకాశం ఉంటుందని సర్కారు భావిస్తోంది. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచనలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు రిజర్వేషన్ల అంశం కొలిక్కి వస్తే.. సెప్టెంబరు లేదా అక్టోబరులో మూడు ఎన్నికలతో గ్రామీణ ప్రాంతాల్లో తీన్ మార్ మోగనుంది.

రూపు మారనున్న మాతా శిశు సంరక్షణ పథకం

కేసీఆర్ కిట్ ఔట్.. ఎంసీహెచ్ కిట్ ఇన్

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): మాతాశిశు సంరక్షణకు గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన కేసీఆర్ కిట్ పేరును ఇప్పటికే రేవంత్ సర్కారు తొలగించింది. దాని స్థానంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్(ఎంసీహెచ్) కిట్ పేరుతో అమలు చేస్తోంది. అంతేకాక ఈ పథకం రూపురేఖల్ని పూర్తిగా మార్చేయబోతోంది. ప్రధానంగా దీన్ని ఎలా నిర్వహించాలన్న దానిపై కసరత్తు ప్రారంభించింది. పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పథకాన్ని నడపాలా? లేక కేంద్రం ఇచ్చే ప్రధాన మంత్రి మాతృవందన యోజన(పీఎంఎంవీవై)తో కలిపి కొనసాగించాలా అన్నదానిపై చర్చిస్తున్నారు. ఈ పథకంపై ఇటీవలే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కోడ్ కారణంగా దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కోడ్ ముగియగానే కేంద్రం భాగస్వామ్యంతోనా... లేక రాష్ట్ర ప్రభుత్వ నిధులతో దీన్ని నిర్వహిస్తారా అన్న దానిపై స్పష్టత రానుంది.

రాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గే ఛాన్స్

ప్రస్తుతం పీఎంఎంవీవై కింద కేంద్రం గర్భిణులకు రూ.6 వేల ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. కేంద్రం ఇచ్చే నిధులను తీసుకొని.. దానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కొంత జమ చేస్తే... పాత పద్ధతిలోనే ఎంసీహెచ్ కిట్ కింద రూ. 13 వేలు ఇవ్వవచ్చు. కేంద్ర ప్రభుత్వ పథకంతో కలిపి అమలుచేయడం వల్ల రేవంత్ సర్కారుపై ఆర్థిక భారం కూడా సగానికిపైగా తగ్గుతుంది. ఇదే విషయాన్ని అధికారులు మంత్రికి వివరించినట్లు తెలుస్తోంది. కాకపోతే కేంద్రం నిధులను ఈ పథకం కింద వినియోగిస్తే... కచ్చితంగా పేరు, బ్రాండింగ్‌లో వారి నియమ నిబంధనలను పాటించాల్సివుంటుందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. దీంతో రెండు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, జూన్ 4 తర్వాత తుది నిర్ణయం తీసుకుందామని అధికారులకు మంత్రి సూచించినట్టు చెప్తున్నారు.

తెలంగాణ చిహ్నంలో అమరుల స్థూపం పెడితే.. మీకెందుకు బాధ?

- కీరవాణికి ఆస్కార్ వచ్చినప్పుడు.. కేసీఆర్, కేటీఆర్ అభినందించలేదా?
- మహేష్ కుమార్ గౌడ్
- సమ్మక్క సారలమ్మలను చంపింది కాకతీయరాజులు కాదా?: బెల్లయ్యనాయక్

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): "ఉద్యమకారుల అభిప్రాయం మేరకు తెలంగాణ చిహ్నంలో అమరవీరుల స్థూపం పెడితే మీకెందుకు కడుపు నొప్పి?" అంటూ బీఆర్ఎస్ నేతలను టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజమైన తెలంగాణ వాదులు కోరుకున్న దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు పడుతుంటే.. కేసీఆర్ కుటుంబం నానా యాగీ చేయాలని చూస్తుందన్నారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అమరుల స్థూపానికి రూ. వంద కోట్లు వెచ్చించిన కేసీఆర్ ప్రభుత్వం.. అందులో ఒక్క అమరవీరుని పేరయినా చెక్కిందా అని ప్రశ్నించారు. చిన జీయర్ స్వామిని తీసుకువచ్చి కుర్చీలో కూర్చోపెట్టినప్పుడు, అందెశ్రీ గీతాన్ని సీమాంధ్ర గాయకుడు రామకృష్ణతో పాడించినప్పుడు, ప్రభుత్వ అంబాసిడర్లుగా రకుల్ ప్రీత్ సింగ్, మంచు లక్ష్మీ, పుల్లెల గోపీచంద్‌లను నియమించినప్పుడు, రోజా ఇంటికి వెళ్లి ఆంధ్రా బిర్యానీని తిన్నప్పుడు, పనికిరాని ఒక ప్రాజెక్టును కట్టి.. దాని ప్రారంభోత్సవానికి ఏపీ సీఎంను ఆహ్వానించినప్పుడు, శారదాపీఠానికి తెలంగాణలో భూములు ఇచ్చినప్పుడు కేసీఆర్‌కు సెంటిమెంటు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కీరవాణికి ఆస్కార్ అవార్డు వస్తే.. ఇదే కేసీఆర్, కేటీఆర్ ట్విట్టర్ వేదికగా అభినందించారని గుర్తు చేశారు. ఒక మంచి గీతానికి సంగీతం సమకూర్చేందుకు కీరవాణిని సంప్రదిస్తే.. నానా యాగీ చేస్తున్నారని విమర్శించారు. కీరవాణి ఎంపిక అన్నది అందెశ్రీ ఆలోచనేనని వెల్లడించారు. మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రకారం తెలంగాణ చిహ్నం ఎంపిక జరుగుతుందన్నారు. మల్లు రవి మాట్లాడుతూ 2023 ఎన్నికలకు ముందే.. టీపీసీసీ అధ్యక్షుని హోదాలో రేవంత్‌రెడ్డి రాచరిక పాలన తీసేసి ప్రజా పాలన తీసుకువస్తామని చెప్పారని, అందులో భాగమే రాచరిక చిహ్నాల తీసివేతన్నారు. ప్రజా పాలనలో భాగంగానే జయజయహే తెలంగాణ పాటని అధికారిక గేయంగా చేస్తున్నట్లు చెప్పారు."తెలంగాణ చిహ్నంలో కాకతీయుల కళాతోరణం కావాలా...?అమరవీరుల స్థూపం వద్దా? సమ్మక్క, సారలమ్మలను చంపింది కాకతీయ రాజులు కాదా? నాతో సహా.. రాష్ట్రంలో 12% ఉన్న గిరిజనులు కాకతీయ కళాతోరణాన్ని ఎందుకు ఒప్పుకోవాలి?" అంటూ టీపీసీసీ ఆదివాసీ సెల్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ ప్రశ్నించారు. అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ గేయం విషయంలో దేశపతి శ్రీనివాస్, వి. ప్రకాష్ కోడిగుడ్డుపై ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "అందెశ్రీ కాల్ రికార్డింగ్‌లను విడుదల చేస్తారా? ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకున్న ప్రైవేటు డిస్కషన్ రికార్డును ఎలా విడుదల చేస్తారు?" అంటూ ధ్వజమెత్తారు.

పిల్లల కోసం బెంగ!

3 రోజులుగా శిశు విహార్ వద్దే పెంపుడు తల్లిదండ్రుల నిరీక్షణ

- అన్నం తింటున్నారో లేదో.. ఆరోగ్యం ఎలా ఉందో అంటూ కన్నీళ్లు
- ఒక్కసారి చూస్తాం.. లోపలికి అనుమతించండి అని వేడుకోలు
- లోపల ఉన్న 14 మంది చిన్నారుల్లో ఇద్దరు పిల్లలకు జ్వరం?
- 'కారా' రూల్స్ సడలించాలంటున్న స్వచ్ఛంద సంస్థలు
- విచారణ ముగిసేదాకా పిల్లలను చూసే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- సొంత తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి.. పిల్లలను అప్పగించండి:మంత్రి సీతక్క

హైదరాబాద్ సిటీ/యూసుఫ్‌గూడ, పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): నవమాసాలు మోసి కనకున్నా.. ఆ పిల్లలను ఆ తల్లులు ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్నారు. వారే లోకంగా బతుకుతున్నారు. అలాంటిది.. తమ వద్ద నుంచి పిల్లలను దూరంచేస్తే ఆ తల్లిండ్రులు బాధపడరా? పది నిమిషాలు కనిపించకపోతేనే తల్లడిల్లిపోయే స్థితిలో మూడు రోజులుగా పిల్లలను చూడకుండా ఉన్న ఆ తల్లిదండ్రుల ఆవేదన ఏ స్థాయిలో ఉంటుంది? ఇదంతా యూసుఫ్‌గూడలోని శిశువిహార్ పరిసరాల్లో కళ్లకు కడుతోంది. నిజమే.. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (కారా) నిబంధనలకు విరుద్ధంగా దత్తత తీసుకొని తప్పే చేశాం అంటూ లెంపలేసుకొంటూనే.. తమ బిడ్డల్ని ఒక్కసారి చూపించండి అంటూ అధికారులను తల్లిదండ్రులు ప్రాధేయపడుతున్నారు. శిశువుల విక్రయానికి సంబంధించి అంత ర్రాష్ట్రముఠా గుట్టురట్టవ్వడంతో మూడు రోజుల క్రితం వివిధ చోట్ల నుంచి 14మంది శిశువులు, చిన్నారులను పోలీసులు స్వాధీనం చేసుకొని యూసుఫ్‌గూడలోని శిశువిహార్‌లో అప్పగించారు. వీరిలో 12 మంది నెలల వయసు పిల్లలుండగా ఇద్దరు మూడేళ్లలోపు ఉన్నారు. శిశు విహార్‌లో ఉన్న తమ చిన్నారులు ఎలా ఉన్నారో? అన్నం తింటున్నారో లేదో? ఆరోగ్యం ఎలా ఉందో? అనే ఆలోచనతో పెంపుడు తల్లిదండ్రులు ఆకలిదప్పులూ పట్టకుండా బెంగటిల్లుతున్నారు. పిల్లలు వైద్యులపర్యవేక్షణలో ఉన్నా కొందరు జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

దత్తత ప్రక్రియ ఆలస్యం.. సంక్లిష్టం!

పొరుగు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ, ఏపీలో పిల్లల దత్తత ప్రక్రియలో తీవ్ర ఆలస్యం జరుగుతుంది. ఈ కారణంగానే పిల్లలు లేని దంపతులు నిబంధనలకు విరుద్ధంగా శిశువులను దత్తత తీసుకుంటున్నట్లు సమాచారం. మహారాష్ట్ర, కర్ణాటకలో దరఖాస్తు చేసుకున్న ఆరు నుంచి ఏడాదిలోపు పిల్లల దత్తత ప్రక్రియ పూర్తవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం రెండు, మూడేళ్లు పడుతోందని స్వచ్ఛంద సంస్థల బాధ్యులు చెబుతున్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలంటే తొలుత.. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత పాన్‌కార్డు నంబర్, రెసిడెన్స్ ప్రూఫ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వివాహ నమోదు పత్రం, దంపతుల బర్త్, హెల్త్ సర్టిఫికెట్లు సమర్పించాలి. భార్యాభర్తల పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతోపాటు ఇద్దరు కలిసి దిగిన పెళ్లి ఫొటోను కూడా దరఖాస్తుతో సమర్పించాలి. అలాగే రూ.6వేల డీడీ అప్లికేషన్ ఫారంతోపాటు రూ.40 వేలు దత్తత తీసుకునే సమయంలో సంబంధిత అనాథాశ్రమానికి లేకుంటే ప్రభుత్వ సంస్థలకు చెల్లించాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం రెండు నుంచి మూడేళ్లకు పిల్లలను దంపతులకు అప్పగిస్తారు. అప్పగించిన తర్వాత కూడా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు పిల్లలను పర్యవేక్షించాలి. దత్తత తీసుకున్న జంటల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? వారు పిల్లాడిని బాగా చూసుకుంటున్నారా? లేదా? అనేవి ప్రతి ఆరు నెలలకోసారి పరిశీలించాలి. ఈ సందర్భంగా సదరు తల్లిదండ్రుల నుంచి ఆరునెలలకోసారి రూ.2వేల చొప్పున తీసుకుంటారు.

3 రోజులుగా పడిగాపులు పడుతున్నాం

నా పేరు అరుణ. భర్త పేరు సాయి. మాది ఏపీలోని చీరాల సమీపంలోని బోయనపాలెం. పిల్లలు కలగకపోవడంతో ఐదు నెలల బాబును ఓ నర్సు ద్వారా తెచ్చుకున్నాం. బాబుకు శ్రీమన్విత్ అని పేరు పెట్టుకున్నాం. మా అమ్మకు నేను ఒక్కదాన్నే కావడంతో ఆమె ఎంతో ప్రేమతో నా బాబుకు ఎకరన్నర పొలం రాసేందుకు సిద్ధమైంది. ఇంతలోనే పోలీసులు మా బాబును తీసుకొచ్చి శిశువిహార్‌లో పెట్టారు. 3 రోజులుగా ఇక్కడే ఉన్నాం. చూసేందుకు అవకాశం ఇవ్వడం లేదు. దయచేసి మా బాబును మాకు ఇప్పించండి. - అరుణ, చీరాల, ఏపీ

3 నెలల్లోపు దత్తత ఇవ్వాలి

సమాజంలో చాలా జంటలు సంతానలేమి సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి పిల్లలను దత్తత తీసుకునే అవకాశాన్ని త్వరగా కల్పించాలి. కారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్నాక మూడు నెలల్లో చట్టబద్ధంగా దత్తత ప్రక్రియ పూర్తి అయ్యేలా నిబంధనలు సడలించాలి. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలి. ప్రస్తుతం యూసుఫ్‌గూడలోని శిశువిహార్‌లో ఉంటున్న పిల్లలను చూసే అవకాశాన్ని మానవతా దృక్పథంతో తల్లిదండ్రులకు కల్పించాలి.

-డాక్టర్ మమతా రఘువీర్,
తరుణి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు

ప్రతి జిల్లాలో శిశువిహార్ పెట్టాలి



దత్తత కార్యక్రమం ఆలస్యమవుతుండడంతోనే చాలా మంది పిల్లలను అక్రమ పద్ధతిలో కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దత్తత టైం లిమిట్ తగ్గించి సకాలంలో పిల్లలను అప్పగిస్తే దంపతులు సంతోషంగా ఉండటంతోపాటు సంరక్షణను బాధ్యతగా నెరవేరుస్తారు. ప్రభుత్వం కూడా ప్రతి జిల్లాలో శిశువిహార్ కేంద్రాలు పెట్టాలి. తద్వారా అనాథ పిల్లలకు ఆశ్రయం అందుతోంది.

-రేవతి, హైకోర్టు న్యాయవాది

పాప పేరిట ఆస్తి కూడా రాశాం



ఈ దంపతులు పేర్లు పెరుగు దుర్గాభవాని, చక్రపాణి. వీరిది ఏపీలోని బాపట్ల జిల్లా కర్లపల్లి మండలం చింతాయపాలెం. పెళ్లయి 20 ఏళ్లయినా సంతానం కలగకపోవడంతో మూడేళ్ల క్రితం విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సు సాయంతో 8 రోజుల పాపను రూ.1.5 లక్షలకు కొనుగోలు చేశారు. అధికారులొచ్చి తమ పాపను తీసుకెళ్లడంతో శిశువిహార్ వద్ద పడిగాపులు పడుతున్నారు. పాపకు భవ్యశ్రీ అని పేరు పెట్టుకొని, మూడేళ్లుగా పెంచుకుంటున్నామని.. ప్రాణం కంటే ఎక్కువగా చూసుకున్నామని చెప్పారు. "పాప పేరిట ఆస్తిని అంతా రాశాం. మంత్రి సీతక్క ఆఫీస్ అడ్రస్ చెప్పండి సార్.. అక్కడికి వెళ్లి అమ్మను ప్రాధేయపడి పాపను తీసుకెళ్తాం" అని ఈ దంపతులు అడుగుతున్నారు.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు : సీతక్క



పిల్లల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని శిశువిహార్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల కుటుంబసభ్యుల వివరాలు సేకరించి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి చిన్నారులను అప్పగించాలని సూచించారు. సంతానం లేని దంపతులు ప్రభుత్వ అనుమతితో, చట్టపరంగా దత్తత తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, దత్తత కోసం చట్టపరమైన ప్రక్రియను అనుసరించాలని పేర్కొన్నారు. పిల్లల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

- పలువురిపై కేసు నమోదు

పాలకుర్తి,మే 31: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాలను పట్టుకొని సీజ్ చేయడంతో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి శుక్రవారం తెలిపారు. మహారాష్ట్ర నుంచి 14 ఆవులు, 8 ఆవు దూడలు, 40 ఎద్దులు, 3 లేగదూడలు, 2 గేదెలను వాహనాల్లో అక్రమంగా హైదరాబాద్ గోవధశాలకు తరలిస్తున్నారనే సమాచారం మేరకు పట్టుకొని వాహనాలను సీజ్ చేయడంతో పాటు తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గోవులను యైటింక్లయిన్ కాలనిలోని సురక్షితమైన గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.

ఆత్మీయ సన్మానం

ఓదెల, మే 31 : మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ నేత గొట్టె ముక్కుల సురేష్‌రెడ్డికి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో నోముల సదాశివరెడ్డి, బిజెపి నాయకులు ఆది సతీష్, తీర్థాల కుమార్, కోట మహేందర్ రెడ్డి, పులి కొమురయ్య, ఎంబాడి కుమార్, కొండపాక నరసింహచారి, వంగల రాజిరెడ్డి, తూడి రాజేందర్, చర్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎండ కాకముందే పనులు పూర్తి చేసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్, మే 31: ఎండ కాకముందే ఉపాధిహామీ పనులు పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ జాహెద్ పాషా ఉపాధిహామీ పనులకు వచ్చిన కూలీలతో అన్నారు. మండలంలోని గంగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హమీ కూలీలతో మాట్లాడుతూ ఉదయమే పనులు మొదలు పెట్టి ఎండ ఎక్కువ కాకముందే తిరిగి రావాలన్నారు. ఎండ వేడిమి ఎక్కువ ఉన్న కారణంగా పనుల వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు

పాలకుర్తి, మే 31 : మండలం పరిధిలోని ఈసాలతక్కళ్ల పల్లి గ్రామంలో శుక్రవారం నెరువట్ల లక్ష్మి(60) అనే వృద్ధురాలిపై కోతుల మంద దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డది. ఆమెను కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

రామగిరి, మే 31: మండలంలోని కల్వచర్ల గ్రామశివారు లోగల పొలం పనులకు గురువారం వెళ్లిన కుంట మొండయ్య(75) అనే రైతు శుక్రవారం వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. వివరాల్లోకి వెళితే.. గ్రామశివారులో ఉన్న తన వ్యవసాయపొలంలో పనుల నిమిత్తం వెళ్లాడు. దాహం వేయడంతో మార్గంమధ్యలో ఉన్న వ్యవసాయ బావిలోకి తాగునీటి కోసం దిగాడు. బావి దిగుడుగా ఉండడంతో ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. ఈత రాని కారణం మృతిచెందాడు. బావి ఒడ్డునే విడిచిన ఉన్న చెప్పులతో పాటు బావిలో వాటర్ బాటిల్ సైతం కనిపించింది. పొలం వద్దకు వెళ్లిన మొండయ్య తిరిగి రాకపోవడంతో కొడుకులు రాత్రి వరకు గాలించినప్పటికీ కనిపించలేదు. శుక్రవారం వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. ఈ మేరకు కొడుకు కుంట ఓదెలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

ఎన్టీపీసీలో కారు, బస్సును ఢీకొన్న లారీ

జ్యోతినగర్, మే 31 : ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డు సమీప రాజీవ్ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ సిగ్నల్ కోసం నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సు, కారును వెనుక నుంచి వేగంగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నల్ కోసం ఆర్టీసీ బస్సు, దాని వెనుకనే కారు ఆగి ఉన్న సమయంలో లారీ ఢీకొనడంతో కారు బస్సు వెనుక కింద చొచ్చుకుపోయింది. అయితే కారులో ఉన్న మహ్మద్ జమీర్, అతని పిన్ని, పిల్లలకు ప్రాణాపాయం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని అంబులెన్సులో గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. రోడ్డు ప్రమాదంతో కొంతసేపు రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ నిలిపోయింది. ఎన్టీపీసీ, ట్రాఫిక్ పోలీసులు రాకపోకలను పునరుద్ధరించారు. ఎన్టీపీసీ ఏఎస్ఐ రయిస్ అహ్మద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓదెలలో అగ్ని ప్రమాదం

ఓదెల, మే 31 : మండల కేంద్ర శివారులో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో అల్లం సతీష్ అనే రైతుకు చెందిన 3 ఎకరాల మేరకు మామిడి తోట దగ్ధమైందిజ మామిడితోట సమీపంలోని కొందరు రైతులు చెత్తను కాలపెడుతన్న క్రమంలో మామిడితోట వైపు మంటలు వ్యాపించి తోటకు మంటలు అంటుకోవడంతో సంబంధిత రైతుకు కొందరు వ్యక్తులు సమాచారం అందించారు. దీంతో ప్రమాద స్థలానికి చేరుకున్న సమయంలోనే మంటలు ఎగిసిపడుతున్నాయి. పరిసరాల్లోని వ్యవసాయ బావుల నుండి నీటితో చల్లార్చే ప్రయత్నం చేసిన మంటలు అదుపులోకి రాలేదు. దీంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది చేరుకోని మంటలు ఆర్పివేశారు. నాలుగు ఎకరాల మామిడి తోటలో మూడు ఎకరాల మేరకు మామిడి చెట్లు కాలిపోయి రూ.4 లక్షల మేరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

గుర్తింపు రద్దు చేయాలి

గణేష్‌నగర్, మే 31: అధిక ఫీజులు వసూలు చేస్తు న్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. వేర్వేరు పేర్లతో ఫీజులు వసూలు చేసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

సుల్తానాబాద్‌లో బీభత్సం సృష్టించిన లారీ

- ఒకరి మృతి - నలుగురికి తీవ్ర గాయాలు - ప్రాణభయంతో పరుగులు తీసిన ప్రజలు

సుల్తానాబాద్, మే 31: రాజీవ్ రహదారిపై లారీ బీభత్సం సృష్టించింది. సుల్తానాబాద్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం కరీంనగర్ వైపు నుంచి వస్తున్న ఓ లారీ రోడ్డుపై ఉన్న వాహనాలు, ప్రజలను ఢీకొంటూ రోడ్డుకు ఇరుపక్కలా దూసుకుపోయింది. దాంతో లారీని చూసి ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందారు. నాలుగు బైకులు, ఒక గప్‌చుప్ బండి, దుకాణాల ముందు ఉన్న రేకుల షెడ్లు ధ్వంసం అయ్యాయి. చివరకు రోడ్డు పక్కన ఉన్న ఓ చెట్టును ఢీకొని ఆగిపోయింది. హైదరాబాద్ నుంచి గోదావరిఖని వెళుతున్న ఓ లారీ సుల్తానాబాద్ పూసాల చౌరస్తా వద్ద బైక్‌పై రోడ్డు దాటుతున్న వారిని ఢీకొంది. బైక్ పై ఉన్న పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన యూసుఫ్, అతని భార్య నసీమా, కూతురు, కొడుకు డిలీ షన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బైక్‌ను ఢీకొన్న లారీ వెంటనే పక్కన రోడ్డు దాటి పాదచారులను, ఓ గప్‌చుప్ బండిని, చెట్టును ఢీకొంది. అక్కడ చొప్పదండికి చెందిన వినయ్‌కుమార్‌కు గాయాలయ్యాయి.



రాజీవ్ రహదారిపై బీభత్సం సృష్టించిన లారీ, (ఇన్‌సెట్‌లో) నసీమా

లారీ మరోసారి డివైడర్‌లను దాటి పలు షాపులను ఢీకొంటూ వెళ్లి చెట్టును ఢీకొని ఆగిపోయింది. మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్‌కు కొందరు దేహశుద్ధి చేశారు. పోలీసులు వారిని అడ్డుకుని లారీ డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడ్డ వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నసీమా(39) చికిత్స పొందుతూ మృతి చెందింది. నసీమా పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హిందీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఎలిగేడు, మే 31 : బడీడు పిల్లలను బడుల్లో చేర్పించి విద్య ఆవశ్యకతను వివరించాలని ఎంపీడీవో వై.భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు పాఠశాలల హెచ్‌ఎం,వీవో అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. జూన్ 3నుంచి 19వ తేదీ వరకు జరుప తలపెట్టిన బడిబాటలో చేపట్టబోయే కార్యాచరణపై చర్చించారు. ఎలాంటి కారణాలతోనైనా బడి మానేసి ఇంటివద్ద వివిధ పనుల్లో మగ్గుతున్న విద్యార్థులకు స్వేచ్ఛ వాయువులను కల్పించాలని ఆయన సూచించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఉన్న అసంపూర్తి పనులకు నిధులు మంజూరు చేసి వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న వివో అధ్యక్షులకు అట్టి అసంపూర్తి పనులను అప్పగించారు. ఆపనులు అభివృద్ధిపై చర్చించి పనుల నాణ్యతపై ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులను సమన్వయ పరిచారు. ఈ సమావేశంలో ఐకేపీ ఏపీఎం సుధాకర్, ఎంపీవో అనిల్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం గంధ్ర దేవేందర్‌రావు, ఎంఎన్‌వో నరేంద్రచారి, ధూళికట్ట హెచ్‌ఎం సదానందం, సీఆర్‌పీ లక్ష్మీనారాయణ, యూపిఎస్‌పిఎస్‌హెచ్‌ఎంలు, 12గ్రామాల వీవో అధ్యక్షులు పాల్గొన్నారు.

'బడిబాట'పై సమావేశం

రామగిరి, మే 31: మండల పరిషత్ భవనంలో శుక్రవారం మండలస్థాయి బడిబటా సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శైలజా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మండలంలోని హెచ్‌ఎం, వీవో, మహిళ సమాఖ్య, ఏపీసీ చైర్‌పర్సన్‌లు హాజరయ్యారు. గ్రామంలోని బడిడు పిల్లలు ప్రతి ఒక్కరు బడికి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. విలేజ్‌కమీటిలతో ఇంటింటా బడిబాటా కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియాజేయాలని చర్చించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల సామాజిక ఆస్తులను కాపాడాలి

జూలపల్లి, మే 31 : గ్రామపంచాయతీల సామాజిక ఆస్తులను కాపాడాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. జూలపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఆస్తు లను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారిని ఆశాలత తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ ఆస్తుల వనరులకు సంబంధించిన రికార్డులు, పల్లె ప్రకృతివనం, నర్సరి, క్రీడాప్రాంగణం, శ్మశానవాటిక, సెగ్రిగేషన్ షెడ్, ఆమె తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాలలు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో డీపీవో పాల్గొని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మజ, ఎంపిఓ కిరన్, పంచాయతి కార్యదర్శి అనంతుల లచ్చయ్య, పలువురు పాల్గోన్నారు.



జూలపల్లిలోని పల్లె ప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వైశ్య సంఘం సభ్యులు

కళ్యాణ్‌నగర్, మే 31: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 21 తేదీ వరకు జరిగే ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెనిశెట్టి నటరాజశేఖర్ కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం, అనారోగ్యం, మానసిక సమస్య లతో రోగాల బారినపడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నదని, యోగా ద్వారా శారీరక, మానసిక రుగ్మతలను దూరం చేసుకోవచ్చని అన్నారు. వైశ్య సంఘం ఆధ్వర్యంలో కోలాటం, కరాటే, నృత్యం, కర్రసాము, కూచిపూడి నృత్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు, శిక్షకులు బాలయ్య, లక్ష్మీనారాయణ, హారిక, లత హాజరు కానున్నట్టు తెలిపారు.ఉదయం, సాయంత్రం యోగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆనంద్, కిషోర్, లక్ష్మీవాణి, భవాని, స్రవంతి పాల్గొన్నారు.

రేపు జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, మే 31: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో సీనియర్ యూత్ కిడ్స్ విభాగాలలో రన్స్ ఎంపిక పోటీలను ఉదయం 6 గంటల నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలకు అండర్-8, 10, 12, 14, 16, 18, 20 వయస్సు విభాగాలలో బాలబాలికలు, మహిళలు, పురుషులకు నిర్వహిస్తామ న్నారు. ఈ పోటీలలో ప్రతిభ చాటే క్రీడాకారులను హన్మకొండలో ఈ నెల 6,7 తేదీలలో నిర్వహించే పదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనటకు ఆసక్తిగల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 6 గంటలకు అంబేడ్కర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని సూచించారు.

కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కళ్యాణ్‌నగర్, మే 31: రోడ్డు ప్రమాదంలో మరణించిన జీడీకే 11 ఇంక్లయిన్ సింగరేణి కార్మికుడు రాసపల్లి నాగరాజు కుటుంబాన్ని శుక్రవారం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. నాగరాజు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, ముస్తఫా, నెలకంటి రాము, ఉదయ్‌రాజ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పరామర్శించారు. శంకర్ తల్లి ఇటీవల మరణించగా నివాసానికి వెళ్లి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, ముస్తాఫా, నెలకంటి రాము పాల్గొన్నారు.



కార్మికుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ఆవిర్భావ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

రామగిరి, మే 31: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని రాణి రుద్రమాదేవి క్రీడాప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను శుక్రవారం ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. ఈసందర్బంగా జీఎం మాట్లాడారు. క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసే వివిధ రకాల స్టాల్స్, సభ ప్రాంగణం, అమర వీరుల స్థూపం వద్ద ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొనే కార్మిక కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రీడాప్రాంగణంలో ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఎలీషా, రఘుపతి, పద్మరాజు, కర్ణ, రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ఆధునికీకరించాలి

యైటింక్లయిన్‌కాలనీ, మే 31: సింగరేణి ఆర్జీ-2 యాజమాన్యం కాలనీలోని గ్రంథాయాన్ని పూర్తిగా పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా నాయకుడు ఉల్లి మొగిలి ప్రకటనలో పేర్కొన్నారు. యూనియన్ పక్షాన గ్రంథాలయాన్ని సందర్శించగా నిర్వహణ లేక అస్తవ్యస్తంగా ఉన్నదని, కనీస వసతులు లేవని తెలిపారు. 2009లో ఇందిరా దత్తాత్రేయులు గ్రంథాలయాన్ని ప్రారంభించి జ్ఞాన సరస్వతీ గ్రంథాలయంగా నామకరణం చేశారని ఉల్లి మొగిలి పేర్కొన్నారు. పేరుకు మాత్రమే గ్రంథాయంగా ఉన్నదని, కనీసం కూర్చోడానికి కుర్చీలు లేవని, టాయిలెట్లు లేవన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రంథాలయాన్ని ఆధునీకరించాలని, అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్లు నిర్మించాలని ఉల్లి మొగిలి డిమాండ్ చేశారు.

ఓసీపీ-3ని సందర్శించిన డైరెక్టర్



ప్రాజెక్టును పరిశీలిస్తున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, మే 31: ఓసీపీ-3 ప్రాజెక్టును శుక్రవారం డైరెక్టర్(ఈఅండ్ ఎం) సత్యనారాయణ సందర్శించారు. ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో జీఎం సూర్య నారాయణతో కలసి ఈఅండ్‌ఎం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. యంత్రాల పనితీరు, పరికరాలు, పంపులు మొదలైన అంశాలపై చర్చించారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న డ్రాగ్‌లైన్ యంత్రాన్ని, షావల్, డంపర్ల పనితీరును పరిశీలిచారు. బేస్ వర్క్‌షాప్‌లో యంత్రాల మరమ్మతుల తీరును తనిఖీ చేశారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, నీటిని తోడేందుకు అవసరమైన పంపులను ఏర్పాటు చేసుకోవాలని, డీజిల్ వినియోగాన్ని నియంత్రి ంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఓసీపీ-3 అధికారులకు సూచించారు. విడిభాగాల కొరతతో ఏ ఒక్క యంత్రం ఆగకూడదని, ఎప్పటికప్పుడు యంత్రాలకు మరమ్మతులు చేసి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. డైరెక్టర్ వెంట పీవో మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహరావు, కార్పొరేట్ డీజీఎం(ఈఅండ్ఎం) కేవీ రావు, ప్రాజెక్టు మేనేజర్ రమేష్, ఇతర అధికారులు ఉన్నారు.

పొగాకు నిరోధక అవగాహన ర్యాలీ

ధర్మారం,మే31: ధర్మారం మండలం నందిమేడారంలో శుక్రవారం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దూమపానం చేయడం వలన వ్యక్తుల ఆరోగ్యాలు హానీ కల్గిస్తుందని నందిమేడారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సుష్మిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, పీహెచ్ఎన్ విజయలలిత, హెల్త్‌సూపర్‌వైజర్ జయ, జీవరాణీ, మలేరియా నోడల్ పర్సన్ దామోదర్, ఫార్మాసిస్టు కృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

సుభాష్‌నగర్, మే 31: వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బ్లూబెల్స్‌లో గత పదిరోజులగా నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు శుక్రవారం ముగిశాయి. ఈ శిక్షణ శిబిరంలో పిల్లలకు భగవద్గీత శ్లోకాలు, రామాయణం, క్విజ్ గేమ్స్, ల్యూసిడ హ్యాండ్ రైటింగ్, వేద గణితం నేర్పించారు. కార్యక్రమంలో బ్లూబెల్స్ కరస్పాండెంట్ జంగ సునీత, క్లబ్ గవర్నర్ జంధ్యం మాధవి, కార్యదర్శి మధుకర్, ఐపీసీ చందా రవీందర్, క్లబ్ అధ్యక్షురాలు చందా విజయలక్ష్మి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

కరీంనగర్ రూరల్, మే 31: మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర లింయగ్య సతీమణి బుర్ర లక్ష్మీ ఇటీవల గుండెపోటుతో మరణించింది. ఆమె కుటుంబ సభ్యులకు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు ఆదేశాల మేరకు క్వింటాల్ బియ్యం అందజేసి మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కనుకయ్య, బుర్ర స్వామి, విష్ణు, రాజుగౌడ్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

● పాలకుర్తి ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంగాధరి రమేష్

పాలకుర్తి,మే 31: పాలకుర్తి మండల అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని పాలకుర్తి ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రమేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. తాను అవిశ్వాసంలో నెగ్గి ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే ఈ సమావేశం నిర్వహించడం పట్ల తనకు ఎంపీపీ హోదాలో ఇదే మొదటి సర్వసభ్య సమావేశం అని తెలిపారు. నేను కాంగ్రెస్ పార్టీ వ్యక్తిని అయినా ప్రతి పక్ష పార్టీల సభ్యుల, అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సలహాలు,సూచనలు స్వీకరిస్తూ మండలంలోని అన్ని గ్రామాలకు సమన్యాయం అందిస్తానన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆశీస్సులు,అండదండలతో మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని అన్నారు. ఈ సమావేశంలో జడ్పిటీసి కందుల సంధ్యారాణి , ఎంపీడీవో పొల్సాని శశికళ, తహసీల్దార్ కె జ్యోతి, పలువురు ఎంపిటిసీలు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఎస్ఈకి వినతి

రామగిరి, మే 31: మండలంలోని బుధవారంపేట్ గ్రామపంచాయతీ వ్యవసాయ విద్యుత్ సమస్యలపై శుక్రవారం సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ఈ)కి మాజీ సర్పంచ్ బుద్దార్థి బుచ్చయ్య వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో వేసిన విద్యుత్ పోల్స్ విరిగి, వంగిపోయి ఉన్నాయని మరి కొన్ని ప్రాంతాల్లో లూజ్‌లైన్‌లు ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై మండల స్థాయిలోని విద్యుత్ అధికారులకు చెప్పినా స్పందించడం లేదని వినతిలో పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ప్రమాదం జరిగిన విద్యుత్ అధికారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

అక్రమాల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రామగిరి, మే 31: అవినీతి, అక్రమాల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని, నాగేపల్లి ప్రధాన చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన అక్రమ కట్టడాలను కూల్చితే అంత గగ్గోలు ఎందుకని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోటచంద్రయ్య, స్థానిక నాయకుడు తీగల సమ్మయ్య అన్నారు. ఈ మేరకు నాగేపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాల కాలంలో జరిగిందే అన్యాయమని, ప్రస్తుతం జరుగుతుందే న్యాయమని అన్నారు. సింగరేణి విడిచిపెట్టిన భూమిలో స్థానిక లీడర్ అక్రమంగా కట్టడాలు కట్టి కబ్జా చేసినట్లు పేర్కొన్నారు. అవినీతి అక్రమాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదన్నారు. ఇలాంటి చౌకబారు మాటలు మానుకోవాలన్నారు. సమావేశంలో ఆరెల్లి కొంరయ్య, బర్ల శ్రీనివాస్, మల్క రామస్వామి, మట్ట రాజ్‌కుమార్, తులసిరాంగౌడ్, కొట్టె సందీప్ పాల్గొన్నారు.

'చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు'

కమాన్‌పూర్, మే 31 : మంత్రి శ్రీధర్‌బాబుపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు. అభివృద్ధిలో మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేలా శ్రీధర్‌బాబు పనిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్, నాయకులు కొంతం శ్రీనివాస్, భూస తిరుపతియాదవ్, బుర్ర సత్యం, కూసన రవి, మహేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మారబోయిన ముత్యాలు యాదవ్, సాగర్, శంకర్, మామిడి రాజు, కొమ్ము గోపాల్, కటికరెడ్డి తిరుపతి, మామిడి, అనిల్, దాసరి సంపత్, జంగం సతీష్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తేలుకుంట గ్రామంలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

జూలపల్లి, మే 31. మండలంలోని తేలుకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుని చిన్ననాటి గుర్తులను నెమరువేసుకున్నారు. అనంతరం పూర్వపు గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసారు.

మొక్కల రక్షణకు చర్యలు

పెద్దపల్లి రూరల్, మే 31 : మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీవో సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకల్వల గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి రణధీర్ , గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

'వైశ్యులను రాజకీయంగా అణిచివేస్తున్న కాంగ్రెస్, బీజేపీ'

కళ్యాణ్‌నగర్, మే 31: కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆర్యవైశ్యులను రాజకీయంగా అణచివేస్తున్నాయని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వెనుశెట్టి నటరాజశేఖర్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018, 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు టికెట్లు ఇవ్వకుండా రెండు పార్టీలు అన్యాయం చేశాయని, వైశ్యులను రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నట్టు ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్యవైశ్యులకు నామినేట్ పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్య వైశ్యులకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల సత్తాచూపుతామని, వైశ్యులను నిర్లక్షం చేసే పార్టీలకు గుణపాఠం చెప్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముత్యం, వెంకటేశ్వర్లు, అశోక్, చిట్టిమల్ల కిషోర్, గందె శ్రీభవాని, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

పెద్దపల్లి రూరల్, మే 31 : మండలంలోని పెద్దబొంకూర్‌లో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం హనుమాన్ శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ మాలధారులు, గ్రామస్థులు గ్రామంలో ఉత్సవ విగ్రహాలతో భక్తి పారవశ్యంతో గ్రామ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.



హనుమాన్ శోభాయాత్ర